RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

సంపుటి :18 | సంచిక : 300 | సంపాదకులు : కంచర్ల సందీప్ కుమార్ | ప్రచురణ : విశాఖపట్నం | 5-9- 2026 | పేజీలు : 8 | వెల : 2/- రూ ॥

VOLUME: 18 | ISSUE : 300 | EDITOR:KANCHERLA SANDEEP KUMAR | PUBLISHED: VISAKHAPATNAM | 5-9-2026 | PAGES: 8 | PRICE : 2/- RS



## రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే

పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్లు

రాజమండ్రి కాలుష్యంలో సగం ఆ పరిశ్రమ వల్లేనన్న పవన్

పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

కోర్టు కేసులను వేగవంతం చేయాలని న్యాయవాదులకు ఆదేశాలు

స్వచ్ఛ గోదావరి లక్ష్యంగా ముందుకెళతామన్న ప్రభుత్వం



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ లిమిటెడ్ (ఏపీఎల్) తీరుపై రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తూ, మరోవైపు గోదావరి నదిని తీవ్రంగా కలుషితం చేస్తూ బాధ్యతా రహితంగా వ్యవహరిస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. రాజమండ్రిలో సగం కాలుష్యానికి ఈ కంపెనీయే కారణమని ఆరోపించారు. పద్ధతి మార్చుకోకపోతే పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం దగ్గర నుంచి లైసెన్సు రద్దు వరకు ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేసి, తక్షణమే చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులను ఆదేశించారు.

**పుష్కర కాలంగా పన్ను ఎగవేత**

2016 నుంచి కాతేరు గ్రామ పంచాయతీకి గానీ, రాజమండ్రి నగరపాలక సంస్థకు గానీ ఆంధ్ర పేపర్ మిల్లు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ ఆరోపించారు. స్థానిక సంస్థలకు సుమారు రూ. 21.34


తరువాయి 2లో..

## ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో చంద్రబాబు రేపు కీలక భేటీ

పీఆర్సీ, కరవు భత్యం తదితర అంశాలపై చర్చించనున్న సీఎం

నిన్న చంద్రబాబును కలిసిన ఏపీ జేఏసీ నేతలు

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ముఖ్యమంత్రి



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో రేపు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కొత్త పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) ఏర్పాటు, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ

తరువాయి 2లో..

## కేరళలో నారా లోకేశ్.. అమృతపురిలో 'అమ్మ' ఆశీర్వాదం...

కేరళలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్

కొల్లం జిల్లాలోని అమృతపురి ఆశ్రమం సందర్శన

మాతా అమృతానందమయి ఆశీస్సులు అందుకున్న లోకేశ్

ఆశ్రమంలోని అమృత విశ్వ విద్యాపీఠాన్ని పరిశీలించిన వైనం

ఈ పర్యటన వ్యక్తిగతమని, అధికారికం కాదని సమాచారం



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం కేరళలో పర్యటించారు. కొల్లం జిల్లాలోని ప్రఖ్యాత

తరువాయి 2లో..



## ఆ సన్నని గొంతే ఆశలు నింపి.. నేపాల్ టన్నెల్ ఆపరేషన్‌లో అద్భుతం!

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

నేపాల్ విలయంలో గల్లంతైన తమవారు బతికి వస్తారనే ఆశలు సన్నగిల్లుతోన్న వేళ ఓ అద్భుతం జరిగింది. 9 రోజులుగా ఎదురుచూసి.. కొందరి కర్మకాండలు కూడా చేస్తున్న సమయంలో టన్నెల్ నుంచి ఇద్దరు సజీవంగా బయటపడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది (చీవజ్ఞుఖశ్రీ ౧బలఅవశ్రీ =వంఎబవ). భోటెకోషి నది ఉప్పొంగడంతో 60 మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పూర్తిగా దెబ్బతినగా.. పలువురు సిబ్బంది త్రిశూలి 3ఏ టన్నెల్‌లో చిక్కుకుపోయారు. అలా కొట్టుకుపోయిన వారి సంఖ్య 42గా తెలుస్తోంది. తాజాగా సహాయ సిబ్బంది ఇద్దరిని రక్షించడంతో మిగిలిన

తరువాయి 2లో..

